# ఫిలిప్పు రథంపై ప్రయాణిస్తూ యేసును గూర్చి మాట్లాడాడు

## యేసును గూర్చి సువార్తను ఇతరులకు చెప్పాలని పిల్లలకు బోధిచండి

పిల్లల అవసరాలకు తగిన ఏ కార్యక్రమాన్నైనా క్రింది వాటి నుండి ఎంపిక చేసుకొండి.

ఒకవేళ వీలైతే ఈ పటాన్ని పిల్లలు గీయవచ్చు.



ఒక అబ్బాయి/అమ్మాయి లేదా ఒక టీచర్ **అపొస్తలుల కార్యములు 8:26-40** నుండి ఫిలిప్పు మరియు ఐతియోపీయుని కథను చెప్పాలి. లేదా చదివి వినిపించాలి. రథంలో ప్రయాణిస్తున్న వ్యక్తికి క్రీస్తును గూర్చిన సువార్తను చెప్పడానికి ఫిలిప్పుకు పరిశుద్ధాత్ముడు ఏ విధంగా సహాయం చేశాడో ఈ కథ వివరిస్తుంది. ఆ వ్యక్తి ఐతియోపీయుడు. ముందుగా అతనికి లేఖనాలు అర్థం కాలేదు.

అపొ.కా. 8:26-46 నుండి కథను చెప్పిన తర్వాత ఈ క్రింది ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు కనిపిస్తుంది)*

- అరణ్య మార్గంలో వెళ్లమని ఫిలిప్పుకు ఎవరు చెప్పారు? (26వ వచనం చూడండి)
- రథం దగ్గరికి వెళ్ళమని చెప్పిన పరిశుద్ధాత్ముని ఆజ్ఞకు ఫిలిప్పు ఎంత త్వరగా లోబడ్డాడు? (30వ వచనము)
- ఐతియోపీయుడు ఏం చదువుతున్నాడు? (30వ వచనం చూడండి. అతడు యెషయా గ్రంథం చదువుతున్నాడు యెషయా ప్రవక్త కొన్ని వందల ఏండ్ల క్రితం జీవించాడు (యెషయా 53)
- భవిష్యత్తును గూర్చిన ఆ ప్రవచనంలో వాక్యం ఎవరిని గూర్చి మాట్లాడుతుంది? (అ॥కా॥8:32; వధకు తేబడిన గొఱ్ఱెపిల్లవలె మరణించిన యేసును గూర్చి)
- ఫిలిప్పు ఐతియోపీయునికి ఎంత త్వరితముగా బాప్తీస్మమిచ్చాడు? (అ॥కా॥ 8:38 వచనం)

ఫిలిప్పు మరియు ఐతియోపియుని కథను **నాటికగా ప్రదర్శించండి.**

- ఈ నాటికను ప్రదర్శించడానికి ఆరాధనను నడిపించే నాయకున్ని సంప్రదించి సమయం తీసుకొండి. పిల్లలు నాటికను సిద్ధపరుస్తుండగా వారితో పాటు కొంత సమయం గడపండి.
- **పెద్ద పిల్లలు** లేదాపెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.
  **కథకుడు :** కథకుడు కథను సంక్షిప్తంగా చెప్పి, పిల్లలు ఎప్పుడు ఏం చేయాలో ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.
  **ఫిలిప్పు**

  **చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.
  **ఐతియోపియుడు**
  **గుర్రాలు**
  **దేవుని ఆత్మ స్వరం**



**కథకుడు :** అపొస్తలుల కార్యములు 8:26-35 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. "దేవదూత ఫిలిప్పుతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**స్వరం :** "ఫిలిప్పు! అరణ్యమార్గంలో వెళ్ళు! అక్కడ నీకు రథం కనబడుతున్నదా? దాని దగ్గరకు వెళ్ళు.

**గుర్రాలు :** కుర్చీల ముందు మోకాళ్ళమీద చేతుల మీద వంగాలి అప్పుడు కుర్చీలు రథంలా కనబడుతాయి. గుర్రాలవలె అభినయించాలి.

**ఐతియోపియుడు :** రథంలో (కుర్చీలో) కూర్చుండి యెషయా 53:7-8 చదవాలి తర్వాత నాకిది అర్థం కావడంలేదు ఈ గొఱ్ఱెపిల్ల అంటే ఎవరు?

**ఫిలిప్పు :** నేను వివరిస్తాను అంటూ అతని ప్రక్కనే మరొక కుర్చీలో కూర్చోవాలి, ఈ ప్రవచనం మనకొరకు గొర్రెపిల్లవలె వధించబడిన యేసును గూర్చి చెప్పబడింది.

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పి (8:36-40) "ఐతియోపీయుడేమంటున్నాడో వినండి" అనాలి.

**ఐతియోపీయుడు :** "చూడండి! ఇక్కడ నీళ్ళున్నాయి. నేనెందుకు బాప్తీస్మం తీసుకోకూడదు?"

**ఫిలిప్పు :** ఒకవేళ నీవు పూర్ణ హృదయంతో యేసునందు విశ్వాసముంచితే బాప్తీస్మం తీసుకోవచ్చు.

**ఐతియోపీయుడు :** ఓహ్! గుర్రాలూ ఆగండి!

**గుర్రాలు :** సకిలించినట్టుగా శబ్దాలు చేయాలి ముందు కాళ్ళు పైకెత్తి హఠాత్తుగా ఆగాలి.

**ఫిలిప్పు :** ఐతియోపీయునితో ఒక ప్రక్కకు వెళ్ళి అతనికి బాప్తీస్మమిస్తున్నట్టుగా అభినయించాలి. తర్వాత పరుగెత్తి కనబడకుండా దాక్కోవాలి.

**ఐతియోపీయుడు :** ఆరే! ఏడీ మనిషి? నాకు బాప్తీస్మమిచ్చి కనబడకుండా పోయాడు?

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే...

- పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ పిల్లలు పెద్దలనడగాలి.
- ఇతరులతో యేసును గూర్చి మాట్లాడడానికి పరిశుద్ధాత్ముడు మనలను నడిపించే ఇతర మార్గలేమిటని పిల్లలలో ఎవరైనా పెద్దలను అడగవచ్చు.
- అందరూ ఉదాహరణలు చెప్పేలా చూడాలి.

అరణ్యం గుండా వెళ్ళే ఒక "బాటను గీయాలి"



- పిల్లలు ఆ పటాన్ని చూస్తూ తాము కూడా గీయాలి. ఆ పటాలను తమ తల్లిదండ్రులకు మరియుఆరాధన సమయంలో పెద్దలకూ చూపించాలి.
- తర్వాత ఇద్దరు మనుషులు కూర్చున్న బండిని ఒక గుర్రం లాగుతున్నట్టుగా పటం గీయాలి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడాలి.

**కంఠత వాక్యం :** యోహాను 3:16.

**కవిత :** యెషయా 53:6-8 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

పెద్ద పిల్లలలో ఎవరైనా ఫిలుప్పును గూర్చి ఒక కవితను లేదా ఒక పాటను వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "తండ్రీ! మేము నీ ఆత్మనడుపుదలను అనుసరించి నడవాలనుకొంటున్నాం. సువార్త వినడానికి సిద్ధంగా ఉన్నవారి దగ్గరికి దయచేసి మమ్ముల్ని నడిపించు. నీ కుమారుడైన యేసును గూర్చి వారికి చెప్పడానికి తగిన బైబిల్ కథలను జ్ఞాపకముంచుకోవడానికి మాకు సహాయం చేయి. నీవు చేసిన అద్భుతమైన పనులను గూర్చి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని మేం కోరుతున్నాం".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net